

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

# నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం 1 డిసెంబర్ 2025 5 పేజీలు



### నామినేషన్ల స్క్రూటినీ, పోలింగ్ మెటీరియల్‌ను

## పరిశీలించిన జనరల్ అబ్జర్వర్

**సూర్య నిజామాబాద్, జిల్లా ప్రతినిధి**

గ్రామ పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు జీ.వీ.శ్యాంప్రసాద్ లాల్ క్లస్టర్ గ్రామ పంచాయతీలను ఆదివారం విస్తృత స్థాయిలో తనిఖీలు చేశారు. మొదటి విడతలో ఎన్నికలు జరుగుతున్న బోధన్ డివిజన్ లో శనివారం సాయంత్రం నాటితో నామినేషన్ల స్వీకరణ పూర్తయ్యింది. దీంతో దాఖలైన నామినేషన్లను ఆదివారం స్క్రూటినీ జరిపారు. ఈ నేపథ్యంలో ఎన్నికల జనరల్ అబ్జర్వర్ శ్యాంప్రసాద్ లాల్ క్లస్టర్ గ్రామ పంచాయతీలను సందర్శిస్తూ స్క్రూటినీ ప్రక్రియను నిశితంగా పరిశీలించారు. పోతంగల్, కోటగిరి, రుద్రూర్, సాలూర గ్రామ పంచాయతీలను సందర్శించి, నిబంధనలకు అనుగుణంగా నామపత్రాల పరిశీలన ప్రక్రియను నిర్వహించారా, ఏవైనా పొరపాట్లకు ఆస్కారం కల్పించారా అని క్షుణ్ణంగా పరిశీలన జరిపారు. తిరస్కరణకు గురైన నామినేషన్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అభ్యర్థులు, వారి ప్రతినిధుల సమక్షంలో ఈ ప్రక్రియ పూర్తి చేశారా అని ఆరా తీశారు. అనంతరం రుద్రూర్ ఎంపీడీఓ కార్యాలయంలో ఎన్నికల సామాగ్రిని పరిశీలించారు. ఎడపల్లి మండల పరిషత్ కార్యాలయంలో టీ-పోల్ అప్ డేషన్ ప్రక్రియను తనిఖీ చేశారు. డివిజనల్ పంచాయతీ అధికారి నాగరాజు, ఇతర అధికారులతో సమావేశమై పోలింగ్, కౌంటింగ్ ఏర్పాట్లపై చర్చించారు.



### మెకానిక్స్ నూతన కార్యవర్గ

## ప్రమాణస్వీకారంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ "ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం నగరంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇందూర్ శాసనసభ్యులు ధన్‌పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మెకానిక్ వృత్తి సామాన్య ప్రజల దైనందిన జీవనంలో ఎంతో కీలకమని, వీరు అందించే సేవ సమాజానికి అనితరసాధ్యమని అభిప్రాయపడ్డారు. రెండు చక్రాల వాహనాలు ప్రజల ప్రయాణాన్ని సురక్షితంగా కొనసాగిం చేందుకు పనిచేస్తున్న మెకానిక్‌ల పాత్ర అపూర్వమని తెలిపారు. అలాగే మెకానిక్‌ల ఆరోగ్యం (హెల్త్) పట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరమని, రోజూ గ్రీజు, డస్ట్, కఠిన పరిస్థితుల్లో పనిచేస్తున్న నేపథ్యంలో వీరి ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన హెల్త్ క్యాంపులు, జీవిత బీమా, ప్రభుత్వ హాస్పిటల్లో నాణ్యమైన చికిత్సను అందించే విధంగా అన్ని విధాల సహకరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన మెకానిక్‌లకు అందేలా ప్రభుత్వంతో సమన్వయం చేసి సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. అసోసియేషన్ అభివృద్ధికి అవసరమైన మౌలిక అవసరాలు కోసం తన ఎమ్మెల్యే ఫండ్ ద్వారా సహాయం అందిస్తానని తెలిపారు. దేశ అభివృద్ధి పథంలో ప్రతి వృత్తివర్గం భాగస్వామ్యం కావాలని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ "సబ్కా సాథ్ - సబ్కా వికాస్" నినాదం అందరికీ చేరేలా తాను కృషి చేస్తానని పేర్కొన్నారు. సామాన్యుల పురోగతే దేశ పురోగతి అని, మెకానిక్‌ల వంటి (మిగతా 2లో)




### ఐదు గ్రామపంచాయతీలో

## కాంగ్రెస్ అభ్యర్థులు ఏకగ్రీవం

### - ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ గారు 5 గ్రామ పంచాయతిలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ప్రతి గ్రామ పంచాయతీ లో ఏకైక నామినేషన్ వచ్చినందున వారి గెలుపు ఖాయం కావటంతో వారిని సన్మానించటం జరిగింది.

ఏకగ్రీవం కానునా గ్రామ పంచాయతీలు

1. మాచరెడ్డి మండలం వెనుక తండా కేలోతుపద్మ స్వామి
2. ఎల్లంపేట గ్రామం మారు పాక అంజమ్మ లక్ష్మీ రాజ్యం
3. అంకిరెడ్డిపల్లి తాండ బానోతు శ్రీరామ్ s/oకిష్టయ్య
4. బోడగుట్ట తండా,మాలోత్ సంతోష్ s/o గంగ్య
5. బీబీపేట్ మండలం శివారు రాంరెడ్డి పల్లి ధరణి లక్ష్మి శ్రీనివాస్

తెలంగాణ రాష్ట్రంలో సర్పంచ్ పదవులను ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్‌లకు ప్రభుత్వం ప్రోత్సాహకాలను (రూ. 10 లక్షలు) అందించే అవకాశం ఉంది. ఎంపీ నిధుల నుండి కాంగ్రెస్ పార్టీ SDF, నా నీధుల నుండి అదనంగా పది లక్షల రూపాయలు అందిస్తాము.కామారెడ్డి నియోజకవర్గం 80శాతం స్థానాలను కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఎన్నికవుతారు.కాంగ్రెస్ చేసిన అభివృద్ధి మా అభ్యర్థుల (మిగతా 2లో)

## జిల్లాలో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

### - జిల్లా. ఎస్పీ యం. రాజేష్ చంద్ర

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు (డిసెంబర్ 1వ తేది నుండి 31 వరకు) జిల్లా వ్యాప్తంగా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని కామారెడ్డి జిల్లా ఎస్పీ. యం. రాజేష్ చంద్ర తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపినారు. అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ గారు హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిపినారు.అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. దీనికి కామారెడ్డి జిల్లా ప్రజలు పోలీసులతో సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు.

### వాహనదారులకు గుడ్‌న్యూస్..

## ట్రాఫిక్ చలాన్లపై భారీ డిస్కౌంట్ ...

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ట్రాఫిక్ చలాన్లు వాహనదారులకు అదిరిపోయే వార్త. ట్రాఫిక్ చలాన్లు పేరుకుపోయిన వారికి ప్రభుత్వం బంపర్? ఆఫర్? ఇస్తోంది. 50 శాతం నుంచి 100శాతం వరకు ఫైన్లపై డిస్కౌంట్ ఇవ్వనుంది. డిసెంబర్ 13న దేశవ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ జరగనుంది. పెండింగ్‌లో ఉన్న ట్రాఫిక్ చలాన్లు,చిన్న కాంపౌండబుల్ కేసులను భారీ డిస్కౌంట్లతో పరిష్కరించడానికి దీనిని నిర్వహిస్తున్నారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడం, సిగ్నల్ జంపింగ్, తప్పు పార్కింగ్ సాధారణ ఓవర్-స్పీడ్, పీయూసీ (PUC) మిస్సింగ్, పాత ఇ-చలాన్లు వంటి చిన్న ఉల్లంఘనలను అక్కడికక్కడే పరిష్కరించవచ్చు.

**- ట్రాఫిక్ చలాన్లు వీటికి వర్తించదు**

మద్యం సేవించి వాహనం నడపడం, హిట్-అండ్-రన్, ప్రమాదకరమైన డ్రైవింగ్,గాయం లేదా మరణానికి సంబంధించిన కేసులు వంటి తీవ్రమైన నేరాలకు ఈ డిస్కౌంట్? వర్తించదు. వాహన యజమానులు ముందుగా పరివాహన్ లేదా సంబంధిత రాష్ట్ర పోలీసు పోర్టల్‌లలో పెండింగ్ చలాన్‌లను తనిఖీ చేసుకోవాలి. ఆ వివరాలను ప్రింట్ తీసుకోవాలి.ఒక్క రోజు మాత్రమే ఈ కార్యక్రమం (మిగతా 2లో)



# జిల్లా (అండర్-20) బాలబాలికల కబడ్డీ తుది జట్లు ఖరారు

**సూర్య ఇందూర్:02**



ఈనెల 23వ తేదీ ఆదివారం రోజు నిజాంబాద్ డి ఎస్ ఏ మైదానంలో జూనియర్ బాలబాలికల కబడ్డీ సెలక్షన్ ప్రభాబుల్స్ నిర్వహించి బాలికల నుండి 22 మంది క్రీడాకారులను బాలుర జట్టు నుండి 22 మందిని ఖరారు చేయడం జరిగినది. వారికి గత మూడు రోజుల నుండి క్రీడా పోషకులు యన్ అర్ ఐ మోతే సురక్షిత్ రెడ్డి సౌజన్యంతో ఈ యొక్క శిక్షణ శిబిరం ముప్కాల్ మండల్ లోని భూదేవి ఇండోర్ స్టేడియంలో నిర్వహించడం జరిగినది, ఈరోజు నిజాంబాద్ జిల్లా జూనియర్ బాలబాలికల కబడ్డీ తుది జట్లను ఖరారు చేయడం జరిగిందని నిజాంబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కార్యదర్శులు ఏ లింగయ్య కే గంగాధర్ రెడ్డి ఒక ప్రకటన తెలిపారు. డిసెంబర్ 2వ తేదీ నుండి 4వ తేదీ వరకు బాలికల నల్గొండ జిల్లా హాలియా లో జరిగే పోటీలకు బయలుదేరుతుందని, మరియు బాలుర జట్టు డిసెంబర్ 5 తేదీ నుండి 7వ తేదీ వరకు మహబూబ్నగర్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు నిజాంబాద్ జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షణ శిబిరానికి ఆర్థిక సాయం అందించిన మోతే సురక్షిత్ రెడ్డి ని కబడ్డీ అసోసియేషన్ కార్యవర్గం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముప్కాల్ స్పోర్ట్స్ అకాడమీ చైర్మన్ అంజయ్య . నిజాంబాద్ కబడ్డీ కార్యవర్గం బోర్గం గంగారెడ్డి, రాజేందర్,పిడి రాజ్ కుమార్, అనురాధ, కవిత, ముప్కాల్ స్పోర్ట్స్ అకాడమీ సభ్యులు సంజీవ్, థామస్, గంగారం, అనిల్ ,సాయిలు, భార్గవి,ప్రమీల, తదితరులు పాల్గొన్నారు. బాలకల జట్టు: మేఘన క్యాప్టెన్, గౌతమీ, సిరివెన్నెల, శిరీష, పల్లవి,మధుప్రియ, %జీ%.శిరీష,స్నేహిత, నికిత, సౌందర్య, శ్రీనిత్య,సాత్విక, ఆఫ్రీన్, నిహారిక, స్టాండ్ బై గా వెన్నెల, చరణ్య, నికిత. బాలుర జట్టు: అనీల్ క్యాప్టెన్, సందీప్, సిద్ధార్థ, సికింధర్, పండిత్, సురేశ్, రాహుల్,సత్య, యువరాజ్, శ్రీనివాస్ అభిషేక్, జాహెద్, విష్ణు, నానక్ సింగ్, స్టాండ్ బై %జ.ు% రాహుల్,ప్రత్యూష్‌లు ఎంపికయ్యారు.

## పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృధి చేస్తాం

**- సునీల్ కుమార్**

**సూర్య,భీమ్‌గల్**



భీమ్‌గల్ పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ స్పష్టం చేశారు. ఆదివారం భీమ్‌గల్ మున్సిపల్ కు చెందిన పర్స సుధాకర్, మారిపెద్ది లింగం ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా వారికీ పార్టీ కండువా కప్పి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని సూచించారు. భీమ్‌గల్ టౌన్ అభివృద్ధి కొరకు ఇప్పటికే రూ 54 కోట్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. భీమ్‌గల్ ను అభివృద్ధి చేసే బాధ్యత తనదేనని పేర్కొన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ని చూసి వివిధ పార్టీ ల నుండి కాంగ్రెస్ లో చేరుతున్నారని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ హయాంలో అభివృద్ధి కి నోచుకోని భీమ్‌గల్ మున్సిపల్ ను అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఇప్పటికే వివిధ గ్రాంటుల కింద రూ 54 కోట్లు మంజూరు చేసిందని భవిష్యత్తు లో మరిన్ని నిధులు సాధిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జేజే నర్సయ్య, మాజీ ఎంపీపీ కన్నె సురేందర్, పర్స అనంత్ రావు, నల్లూరి శ్రీనివాస్, సతీష్, దినేష్, కిరణ్, అంజు, మొండి దినేష్, పత్రి రాజేందర్ తదితరులు ఉన్నారు.

## నాగిరెడ్డి పేటలో తొలిరోజు సర్పంచ్ స్థానాలకు 14 నామినేషన్లు దాఖలు

**సూర్య, నాగిరెడ్డిపట్,**

నాగిరెడ్డి పేట్ మండలంలో నామినేషన్ల స్వీకరణ తొలి రోజు ఆదివారం సర్పంచ్ స్థానాలకు 14 మంది అభ్యర్థులు తమ నామినేషన్లు దాఖలు చేసినట్టు ఎంపీడీవో లలిత కుమారి తెలిపారు. మండలంలో 27 గ్రామ పంచాయతీలు ఉండగా , అందులో వివిధ గ్రామ పంచాయతీలలో సర్పంచ్ స్థానానికి 14 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. చీనూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ స్థానానికి ముగ్గురు, గోలి లింగాల్ గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి ఇద్దరు, అక్కంపల్లి, బొల్లారం, ధర్మ రెడ్డి, జలాల్ పూర్, లింగంపల్లి , మాటూర్ మాసానిపల్లి,మెల్లకుంట తండా, తాండూర్, పోచారం గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాలకు ఒక్కొక్కరు చొప్పున అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్టు ఆమె తెలిపారు. అలాగే వివిధ గ్రామపంచాయతీల వార్డులకు గాను 14 మంది అభ్యర్థులు వార్డు సభ్యులుగా నామినేషన్లు దాఖలు చేసినట్టు ఆమె తెలిపారు.



## మొదటిరోజు "పంచాయతీ" అంతంతే

**సూర్య మాక్లూర్**



రెండో విడతలో ఎన్నికలు జరిగే గ్రామ పంచాయతీల్లో ఆదివారం నుంచి నామినేషన్ల స్వీకరణ మొదలైంది. మాక్లూర్ మండల వ్యాప్తంగా 26 గ్రామ పంచాయతీలకు గాను మొదటి రోజు 14 నామినేషన్లు వేయడం జరిగింది. 230 వార్డు మెంబర్లకు 10 నామినేషన్లు దాఖలు అవ్వడం జరిగింది. సోమవారం ఎక్కువ మొత్తంలో నామినేషన్లు వచ్చే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. వార్డు మెంబర్ల నామినేషన్లకు మందకొడిగా దరఖాస్తులు రావడం జరిగింది.

## దోమకొండ గ్రామపంచాయతీకి నామినేషన్ వేసిన సీనియర్ జర్నలిస్ట్

**సూర్య దోమకొండ / కామారెడ్డి**



సర్పంచ్ గా పోటీ చేస్తున్న గర్దాస్ శేఖర్ అనే నేను అవినీతికి దూరంగా పైస ఖర్చు లేకుండా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గర్దాస్ శేఖర్ అన్నారు. శనివారం రోజున దోమకొండ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన నామినేషన్ వేశారు. దోమకొండ పద్మశాలి సంఘం అధ్యక్షులుగా వార్డు సభ్యునిగా దోమకొండ వీడిసి ఉపాధ్యక్షుడిగా దోమకొండ ప్రభుత్వ కాలేజీ ప్రెసిడెంట్ గా పని చేసిన అనుభవం తనకున్నదని అలాగే దోమకొండ గ్రామం పైన పూర్తి అవగాహనతో దోమకొండ గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు. గ్రామంలో సమస్యలు మురికి కాల్వల సమస్యలు వీధిలైట్లు మంచినీటి సమస్య పారిశుద్ధ్య సమస్యలపై చిత్తశుద్ధితో పనిచేస్తూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మూల సిద్ధాంతమైన అవినీతి రైతంగా పేదలకు కార్మికులకు అండగా ఉంటారని ఆయన పేర్కొన్నారు. ఇకపై గ్రామానికి 24 గంటలు అందుబాటులో ఉండి ప్రజాసేవలో అంకితం అవుతానని ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు హామీ ఇస్తున్నాను అని నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించి గ్రామ సర్పంచ్గా ఎన్నుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## మూడు ఇసుక ఆటోలు పట్టీవేత

**సూర్య రెంజల్**

అక్రమంగా తరలిస్తున్న మూడు ఇసుక ఆటో లు పట్టుకున్నట్టు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు వివరాల్లోకి వెళితే రెంజల్ మండలంలో అక్రమంగా తరలిస్తున్న మూడు ఇసుక ఆటో లు ఆదివారం రోజు ఉదయం ఐదు గంటల సమయంలో బోధన్ నుండి మూడు ఇసుక ట్రాలీ ఆటోలు అక్రమంగా దొంగతనంగా ఇసుక తీసుకొచ్చి,దూపల్లి గ్రామానికి అమ్ముతున్నారని సమాచారం మేరకు ఉదయం మూడు ఆటోలను పట్టుకొని సీజ్ చేసి, ఆటో డ్రైవర్ మరియు ఓనర్ల పైన కేసు నమోదు చేసిన పోలీసులు తెలిపారు. తదుపరి చర్య కొరకు మైనింగ్ శాఖ అధికారులకు అప్పగించినట్లు ఎస్సై పేర్కొన్నారు.



## మెకానిక్స్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారంలో పాల్గొన్న ఎమ్మెల్యే

(మొదటి పేజీ తరువాయి)

శ్రమజీవులకు ఎమ్మెల్యే గా ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలియచేశారు.. కొత్తగా ఎన్నికైన అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శి సహా నూతన కార్యవర్గ సభ్యులకు ఎమ్మెల్యే గారు వారితో ప్రమాణస్వీకారం చేయించ డంతో పాటు శుభాకాంక్షలు తెలిపారు. అసోసియేషన్ బలోపేతానికి పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో బిజెపి ప్రధాన కార్యదర్శి పొతంకార్ లక్ష్మీనారాయణ , లీగల్ అడ్వైజర్ రాజేందర్ రెడ్డి, స్టేట్ మెకానిక్ ప్రెసిడెంట్ బాబు , స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గజ్జల మురళి , స్టేట్ ప్రచార సెక్రటరీ శ్రీకాంత్ , కామారెడ్డి బాబా , ప్రెసిడెంట్ గంగారం జనరల్ సెక్రెటరీ రామచంద్ర ,ట్రెజరీ గంగాధర్ , బిజెపి నాయకులు పవన్ , గుండా సతీష్, బిజెపి నాయకులు భాస్కర్ అసోసియేషన్ నాయకులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు..

## ఐదు గ్రామపంచాయతీలో కాంగ్రెస్ అభ్యర్థులు ఏకగ్రీవం

(మొదటి పేజీ తరువాయి)

గెలుపుకు పునాది. రాష్ట్రంలో మహిళా సంఘాలకు రూ.304 కోట్ల వడ్డీలేని రుణాలు ప్రభుత్వం అందజేస్తుంది. కామారెడ్డి నియోజకవర్గానికి సంబంధించి రూ.3కోట్ల 25 లక్షలు నియోజకవర్గానికి సంబంధించి చెక్కులను అందజేశాము. ఇరోజు రాష్ట్రవ్యాప్తంగా వడ్డీ లేని రుణాలను మూడో విడత అందిస్తున్నాం. మహిళలకు నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు అందిస్తున్నాం. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. ప్రతి కుటుంబానికి సన్న బియ్యం మరియు 500 కే గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తున్నాం అన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించింది. మహిళలకు పెట్రోల్ బంకులు కేటాయిస్తున్నాం.

## వాహనదారులకు గుడ్‌న్యూస్?.. ట్రాఫిక్ చలాన్లపై భారీ డిస్కౌంట్?...

(మొదటి పేజీ తరువాయి)

ఉండనుంది. ఇందులో ఢిల్లీ, హర్యానా,పంజాబ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, గుజరాత్, తమిళనాడు, తెలంగాణ,కర్ణాటక, రాజస్థాన్,పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు పాల్గొంటున్నాయి.

**- ట్రాఫిక్ చలాన్లు ఎలా చెల్లించాలంటే..**

లోక్ అదాలత్ రోజున వ్యక్తులు తమ ఆర్?సీ, డ్రైవింగ్ లైసెన్స్,%×ణ% ప్రూఫ్,చలాన్ పత్రాలతో నియమించబడిన కోర్టు/ట్రాఫిక్ కోర్టును సందర్శించాలి. న్యాయమూర్తులు, ట్రాఫిక్ అధికారులు జరిమానా తగ్గింపును వర్తింపజేస్తారు. చాలా సందర్భాలలో,పాత మైనర్ కేసులకు పూర్తి మినహాయింపు ఉంటుంది. నగదు లేదా %ఖూ×% ద్వారా తుది మొత్తాన్ని చెల్లించిన తర్వాత, భవిష్యత్తులో తిరిగి తెరవకుండా కేసు శాశ్వత ముగింపును నిర్ధారిస్తూ లోక్ అదాలత్ సెటిల్‌మెంట్ ఆర్డర్ చేస్తుంది

## అంగరంగ వైభవంగ... జీవధాన్ పాఠశాల గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు.

**- పాఠశాల విద్యార్థులే ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.**

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి పట్టణంలో జీవధాన్ పాఠశాల అన్న జీవధాన్ స్కూల్ అన్న జీవధాన్ హాస్పిటల్ అన్న దాని విద్య సంస్థలన్నా అందరికీ తలలో నాలుకలాగా కామారెడ్డి పట్టణంలో కామారెడ్డి జిల్లాలో నలుమూలల అందరికీ సుపరిచితమే! అలాంటి పాఠశాల నిర్మాణం చేసి కామారెడ్డి పట్టణంలో సుమారు 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిన్నటి రోజున కామారెడ్డి పట్టణంలో జీవదాన్ స్కూల్ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించింది, పాఠశాల విద్యార్థులు స్కూల్ కమిటీ అధ్యాపకులు మేనేజ్మెంట్ , పేరెంట్స్ కమిటీ సభ్యులు అందరి సమక్షంలో చాలా బ్రహ్మాండంగా ఘనంగా కనివిని ఎరుగని రీతిలో మాహా అద్భుతంగా 50 సంవత్సరాల గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను పురస్కరించుకొని విద్యార్థులతోని కల్చరల్ ప్రోగ్రామ్స్ ఆటపాటలతో అలరించి విద్యార్థులను మేధావులను విద్యావంతులను పుర ప్రముఖులను సాదరంగా ఆహ్వానించి సన్మానం చేసి తన యొక్క ఉన్నతిని చాటుకున్నది, కామారెడ్డి లో జవదాన్ స్కూల్ అంటే తెలియని వాళ్ళు ఉండరని మరొకసారి రుజువయింది.



# చలికాలంలో పొగమంచు ఉంటున్నందున రహదారులపై వాహనాదారులు పలు సూచనలు పాటించాలి

**- పోలీస్ కమిషనర్ వెల్లడి**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలో జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులు, మారుమూల రహదారులలో ఉదయం 11 గంటల వరకు పొగమంచు ( ఫాగ్ ) ఉన్నందున ఈ రహదారులలో నిత్యం రోడ్డు ప్రమాదాలు ఎన్నో జరుగుతున్నాయి. ఇట్టి రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతీ ఒక్కరి బాధ్యత, ప్రస్తుతం చలికాలంలో చలి తీవ్రత ఎక్కువ ఉన్నందువలన ఎక్కువ ప్రమాదాలు జరిగే అవకాశం గలదు. అందుకోసం ప్రతీ వాహనాదారులు తూ.చ తప్పకుండా ఈ సూచనలు పాటించగలరు అని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య తెలియజేశారు.

ద్విచక్ర వాహనాదారులు తీసుకోవల్సిన జాగ్రత్తలు

1) వేగం తగ్గించి ముందున్న వాహనానికి సురక్షిత దూరం పాటించాలి. 2) హై బీమ్ లైటు వాడకం నిషేదించాలి. లో బీమ్ లైటు వాడకం మాత్రమే వాడాలి. 3) సడన్ బ్రేకులు వేయకూడదు.

4) అవసర నిత్యం ఇండికేటర్లు వాడాలి

5) రోడ్డుకు ఎడమ వైపు లేదా కుడివైపు వాహనం మలిపేటప్పుడు ఇండికేటర్లు వాడి, తగు జాగ్రత్తలు



తీసుకొని వాహనం మలపవలెను.

6) రోడ్డు తడిగా ఉంటే వాహనం స్కిడ్ అయ్యే అవకాశం గలదు.

7) ద్విచక్ర వాహనాదారులు తప్పనిసరి హెల్మేటు వాడవలెను. 8) వాహనానికి ఎడమ వైపు కుడి వైపు మిర్రర్ సౌకర్యం తప్పనిసరి ఉండాలి

9) రాత్రి / తెల్లవారుజామున పొగమంచు తీవ్రత ఎక్కువ కాబట్టి ప్రయాణాలు చేయకుండా ఉండడం ఉత్తమం, తప్పనిసరి అనుకుంటేనే వెళ్ళగలరు. అలా వెల్లినట్లయితే అన్నిరకాల జాగ్రత్తలు పాటించాలి. లిఫోర్ విల్లర్ మరియు భారీ వాహనాదారులు తీసుకోవల్సిన జాగ్రత్తలులి

1) ప్రతీ వాహనం వేగం తగ్గించి నెమ్మదిగా నడపాలి 2) ముందున్న వాహనానికి కనీసం 50-100 అడుగుల దూరం ఉండేటట్లు జాగ్రత్త పడాలి. 3) లో బీమ్ లైట్లు మాత్రమే వాడాలి.

4) విండోలను కొద్దిగా తెరిచి ఉంచాలి. దీని వలన ఫాగింగ్ నివారించవచ్చు. 5) లైన్ మార్కింగ్లు, రోడ్డు డిఫ్లేక్టర్లను గమనిస్తూ వాహనం నడపాలి.

6) వాహనం కండిషన్ ఎప్పటికప్పుడు చూసుకోవాలి( లైట్లు, బ్రేకులు, టైర్లల్లో గాలి )

7) పొగమంచు లేదా మూలమలుపుల వద్ద వాహనం ఓవర్ టేక్ చేయరాదు.

8) సడేన్ బ్రేకులు వెయరాదు.

9) వాహనానికి రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేసుకోవాలి. 10) వాహనం చెడిపోయినట్లయితే, అట్టి వాహనమును రోడ్డుకు ఎడమవైపు క్రింది వైపు పార్కింగ్ చేసి వాహనం నిలిపి, ప్రమాదం జరగకుండా ఇండికేషన్ మార్కులు ఏర్పాటు చేయాలి.( ఇండికేటర్లు వేసి ఉంచాలి.)

11) అట్టి వాహనం మంచిగా అయిన తరువాత ఎవ్వరికి ప్రమాదం జరుగకుండా అక్కడ ఏర్పాటు చేసిన చెట్టు కొమ్మలు, రాళ్లు తీసివేయాలి.

12) రాత్రి సమయంలో ప్రయాణం చేయకుండా ఉండడం ఉత్తమం ప్రతీ వాహనాదారులు ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా ఈ సూచనలు పాటించడం అత్యంత అవసరం. ఎలాంటి అప్రమత్తతకూ ఆస్కారం ఇవ్వకుండా ప్రతీ ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటించగలరని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య విజ్ఞాప్తి చేశారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రానికి చెందిన సామాజిక సేవకుడు, ఎన్నారై పెద్దబచ్చగారి జ్ఞానప్రకాష్ రెడ్డి తన అనుచరులతో కలిసి ఆదివారం ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులకు వివిధ పార్టీల నాయకులు పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నట్లు, రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ కనుమరుగవ్వడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి శంకర్,బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు డప్పు రవి, సొసైటీ డైరెక్టర్ డప్పు జ్యోతి, ఎమ్మార్పీఎస్ నాయకుడు సుధాకర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సొసైటీ డైరెక్టర్ ఉప్పరి సాయిలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి,జిల్లా గ్రంధాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అందే దయాకర్ రెడ్డి,ఆలయ చైర్మన్ తాటిపాముల లింబాద్రి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుదర్శన్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేఖ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాలమూరు ఇన్చార్జిగా కామారెడ్డి బిడ్డ

**సూర్య కామారెడ్డి టౌన్**



ఏబీవీపీ మాజీ రాష్ట్ర అధ్యక్షులు బిజెపి సీనియర్ నాయకుడు కార్యకర్తల ఆత్మ బంధువు రంజిత్ మోహన్ పాలమూరు జిల్లా బిజెపి ఇన్చార్జిగా నియామకమైన శుభ సందర్భంగా బిజెపి కార్యకర్తలు , ప్రముఖులు, ఆత్మీయులు అభిమానులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక మార్గంలో పయనించాలి

**- మాజీ జడ్పిటిసిల ఫోరం రాష్ట్ర కార్యదర్శి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి లో అయ్యప్ప దేవస్థానంలో ఆదివారం అయ్యప్పస్వామి దీక్షపరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ల ఫోరం రాష్ట్ర కార్యదర్శి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక, ధార్మిక మార్గంలో పయనం సాగించా లి. ఆధ్యాత్మికత మానసిక శాంతిని కలిగిస్తుంది" అని పేర్కొన్నారు. అయ్యప్ప స్వామి దీక్షలో 41 రోజులు నియమ నిష్టలతో ఉండటం మంచి పరిణా మమని ఆయన అన్నారు. మనోహర్ రెడ్డి ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారి శ్రీనివాస్ స్వామి వారికి తీర్థప్రసాదాలను అందజేశా రు. పూజా కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, గురుస్వాములు ఈశ్వర్ గౌడ్, చంద్రం, శ్రీనివాస్, కిరణ్ రెడ్డి, కృష్ణారెడ్డి, భీమయ్య, నవీన్, మురళీ, ఆలయ పూజారి శ్రీనివాస్ పాల్గొన్నారు.



## మహా అద్భుతంగా అయ్యప్ప పడిపూజ

**- కనివిని ఎరుగని చరిత్రలో అయ్యప్ప మాలధార స్వాములు**

**- భారీ సంఖ్యలో భక్తుల హాజరు**

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి పట్టణంలో కని విని ఎరగని రీతిలో అయ్యప్ప స్వాములు అయ్యప్ప భక్తులు కలిసి లింగాపూర్ శివారులో గల విబ్యూస్ వెంచర్లు (శ్రీవారి )వెంచర్లో ఆదివారం రోజున కన్నుల పండుగ గా అద్భుతంగా పదివేల మంది భక్తుల మధ్యలో సుమారు 3000 మంది అయ్యప్ప స్వాములు అయ్యప్ప స్వామిని కొనియాడుతూ అయ్యప్ప "మహా పడిపూజ" అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్య ప్ప భక్తులతో పాటు ముఖ్య అతిధులు శబరిమల స్వాములు హైదరాబాద్ స్వామివాసులు కామారెడ్డి క్రెడా అయ్యప్ప భక్తులు ,పెద్ద మొత్తంలో పాల్గొని విజయవంతం చేశారు.

## రాష్ట్ర స్విమ్మింగ్ టోర్నీ కి జిల్లా బాల, బాలికలు ఎంపిక

**సూర్య ఇందూర్**



ఈనెల 8 9 తేదీలలో అదిలాబాదులో జరిగే రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ టోర్నమెంట్ కు జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎస్ ఆర్ కే స్విమ్మింగ్ పూల్ లో క్రీడాకారులను ఎంపిక చేయడం జరిగిందని జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బాలుర విభాగంలో గ్రూప్ మొదటి ఏ. ఆకాష్, గ్రూప్ రెండవ విభాగంలో రోహిత్, సూర్యవంశీ పవన్ గ్రూప్ మూడో విభవ గ్రూప్ మూడో విభాగంలోవిభాగంలో సలహా,శ్రీ రాఘవ, నాలుగవ గ్రూప్ విభాగంలో అర్మాన్, శివాయి పటేల్, ఐదవ గ్రూప్ విభాగంలో వర్షిత్ ఎంపికయ్యారు. బాలికల గ్రూప్ మొదటి విభాగంలో వినమ్ర, గ్రూప్ రెండో విభాగంలో మేఘన, గ్రూప్ మూడవ విభాగంలో సమీక్ష, హర్షిత గ్రూప్ నాలుగవ విభాగంలో వరునిక ఎంపికయ్యారని జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు గడీల శ్రీరాములు, మహిపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపికలు డాక్టర్ కైసర్, ఏ లక్ష్మీనారాయణ,రాగిణి అన్నపూర్ణ ఎంపిక చేశారు అని తెలిపారు.

## చేసే అభివృద్ధిని వివరించి ఓట్లు అభ్యర్థించాలి

**సూర్య- బిక్కనూర్**



గ్రామాలలో చేసే అభివృద్ధిని ప్రజలకు వివరించి ఓట్లను అభ్యర్థించాలని, ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి చెప్పారు. ఆదివారం మండలంలోని జంగంపల్లి బిజెపి మద్దతుతో గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులుగా నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులు ఎమ్మెల్యేను కలిశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి రాజేశ్వరి తిరుమలేష్, పార్టీ సీనియర్ నాయకుడు మీసాల ప్రవీణ్ గౌడ్, బిజెపి పార్టీ వార్డు సభ్యుల అభ్యర్థులు ఉన్నారు

## మండల కేంద్రంలో ఘనంగా అయ్యప్ప స్వాముల ఊరేగింపు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్ర శివారులో ఉన్న హరహర పుత్ర అయ్యప్ప ఆలయం నుండి ఆదివారం అయ్యప్ప మాలాదారులు అయ్యప్ప విగ్రహాన్ని ప్రత్యేక వాహనంలో ఉంచి పట్టణంలో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప నామస్మరణతో పట్టణపుర విధులు మారుమోగాయి. ఈ సందర్భంగా అయ్యప్ప మాలాదారులు బిక్షాటన చేశారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు వెంకట సుబ్బారావు, శ్రీనివాస్ రెడ్డి, జంగం బాల ప్రకాష్, బోన్ల శేఖర్ పెద్ద సంఖ్యలో అయ్యప్ప మాలదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## భక్తులతో కిక్కిరిసిన శ్రీ మనిదీపేశ్వరీ ఆలయం

**సూర్య ఇందూర్**

నిజామాబాద్ నగర శివారులో మాధవ నగర్ కాలనీలో ని బిఎల్ఎన్ గార్డెన్ దగ్గర లో గల శ్రీ మనిదీపేశ్వరీ ఆలయంలో భక్తుల తో కిక్కిరిసిపోయింది . భక్తులు భక్తిశ్రద్ధలతో దేవికి పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆదివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు





# ఎన్నికల సందర్భంలో కామారెడ్డికి చేరుకున్న స్క్వాడ్ బృందాలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

గ్రామ పంచాయితీ ఎన్నికల్లో FST (ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్) మరియు SST (స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్) బృందాల పాత్ర అత్యంత కీలకమని సాధారణ పరిశీలకులు సత్యనారాయణ రెడ్డి అన్నారు. చిన్న మల్లారెడ్డి లో రెండవ విడత నామినేషన్ ప్రక్రియ, స్క్రూటినీ, పోలింగ్ కేంద్రాల పరిశీలన కలెక్టరేట్ సమావేశ మందిరం లో sst, fst, తదితర ఎన్నికల అధికారులతో సమావేశం. ఆదివారం జిల్లాకు చేరుకున్న సాధారణ పరిశీలకులు ముందుగా చిన్న మల్లారెడ్డి గ్రామ పంచాయితీ కార్యాలయం లో 2వ విడత నామినేషన్ స్వీకరణ ప్రక్రియ ను, మొదటి విడత నామినేషన్ స్క్రూటినీ నీ పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. అనంతరం సాయంత్రం కలెక్టరేట్ లో ఎన్నికల అధికారులతో సమావేశం నిర్వహించారు. గ్రామ పంచాయితీ ఎన్నికల సాధారణ పరిశీలకులు సత్యనారాయణ రెడ్డి





ఆదివారం కామారెడ్డి జిల్లా కు చేరుకున్న సందర్భంగా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో అధికారులు మర్యాద పూర్వకంగా కలసి పూల మొక్క అందించి స్వాగతం పలికారు. అనంతరం గ్రామ పంచాయితీ ఎన్నికల్లో FST (ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్) మరియు SST (స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్) బృందాల పాత్ర అత్యంత కీలకమని ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, న్యాయంగా, శాంతియుతంగా సాగేందుకు ఈ బృందాలు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని, ఆయన తెలిపారు. గ్రామ పంచాయితీ ఎన్నికల సమయం లో చట్టవ్యతిరేక కార్యకలాపాలు, డబ్బు లేదా మద్యం పంపిణీ, ఓటర్లను ప్రభావితం చేసే ప్రయత్నాలను అరికట్టేందుకు FST-SST బృందాలు శీఘ్ర విచారణ చర్యలు చేపట్టాలని, చెక్ పోస్టుల ద్వారా గట్టి నిఘా ఏర్పాటు చేసి ప్రతీ వాహనాన్ని తనిఖీ చేయాలని పేర్కొన్నారు.

ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారని, ప్రజలు కూడా ఎన్నికల ప్రక్రియలో చైతన్యంగా పాల్గొని, అనుమానాస్పద పరిస్థితులను సమాచారం ఇవ్వాలని సత్యనారాయణ రెడ్డి కోరారు. గ్రామ స్థాయి ఎన్నికలలో ప్రతి ఓటు విలువైనదని, స్వేచ్ఛగా, న్యాయంగా ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని ఆయన తెలిపారు. అనంతరం 21 వ నంబర్ లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎం.సీ.ఎం.సీ), కంట్రోల్ రూమ్ ను సందర్శించి ఎంసిఎంసి సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, సకాలంలో ప్రచార ప్రకటనలకు సంబంధించిన అనుమంతులు మంజూరు చేయాలని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులను గమనిస్తూ ఉండాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించిన పోస్టులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మదన్ మోహన్, dpo మురళీ, సివిల్ సప్లై (లైజనింగ్ ఆఫీసర్. )st,స్పాట్, vvt, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ పిల్లల కలలకు వెలుగు బేయర్ 'మేక్ దెమ్ షైన్

**సూర్య నిజామాబాద్ ప్రతినిధి**



గ్రామీణ ప్రాంతాల్లో అవకాశాలకు దూరంగా ఉన్న పిల్లల భవిష్యత్తును కొత్త దిశగా మలిచే ప్రయత్నానికి బేయర్ సంస్థ శ్రీకారం చుట్టింది. 'నాటివో – మేక్ దెమ్ షైన్' పేరుతో ప్రారంభించిన సామాజిక కార్యక్రమం ద్వారా పిల్లలలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసే లక్ష్యంతో ముందుకెళ్తోంది. చదువు అన్నది కేవలం పుస్తకాలకే పరిమితం కాకూడదన్న ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని రూపుదిద్దుకున్నట్లు సంస్థ తెలిపింది. ప్రతి పిల్లవాడు తన జన్మ స్థానం, కుటుంబ పరిస్థితులతో సంబంధం లేకుండా ఎదగగలడన్న నమ్మకమే దీనికి పునాదిగా ఉందని పేర్కొంది. ఆత్మవిశ్వాసం, స్వీయ అవగాహన పెంపొందించే విధంగా అనుభవాత్మక అభ్యాసానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. పిల్లలు ఆలోచించే విధానాన్ని విస్తరించేందుకు సంభాషణాత్మక బోధన పద్ధతులను అమలు చేస్తున్నారు. భావోద్వేగ సమతుల్యత కోసం యోగా, అనుసంధాన అభ్యాసాల ను కార్యక్రమంలో భాగం చేశారు. ఇవి పిల్లల్లో సహనం, కరుణ, పరస్పర గౌరవాన్ని పెంపొందిస్తున్నాయని నిర్వాహకులు తెలిపారు. గ్రామీణాభివృద్ధి రంగంలో అనుభవం ఉన్న ఇంటిగ్రేటర్ ఫౌండేషన్‌తో భాగస్వామ్యంగా ఈ కార్యక్రమం అమలవుతోంది. రెండు వారాల పాటు క్రమబద్ధంగా సాగే శిక్షణగా దీనిని రూపొందించారు. మొదటి దశలో వంద మంది పిల్లలను ఎంపిక చేసి శిక్షణ అందిస్తున్నారు. వారి వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు పెరిగేలా ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించారు. విద్యతో పాటు జీవన విలువలే సమాజ మార్పుకు ముఖ్యమని బేయర్ అభిప్రాయపడింది. ప్రతిభ కనబరిచిన పిల్లలను సత్కరించి ప్రోత్సహించడం ద్వారా ఇతరులకు ఆదర్శంగా నిలిపే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపింది.

## బాధిత కుటుంబానికి పరామర్శ

**సూర్య,భీమ్‌గల్**



భీమ్‌గల్ మండలం మెండోర గ్రామానికి చెందిన సత్యం గుండెపోటుతో మరణించారు. అతనికి పదేళ్ళ కుమారుడు మహర్ష్ ఉన్నాడు ఇదివరకే అతని భార్య చనిపోయింది తల్లిదండ్రులను కోల్పోయి ఆ బాలుడు అనాథగా మిగిలాడు . వారి కుటుంబ సభ్యులను బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ పరామర్శించి సంతాపాన్ని తెలిపారు. ఆ బాలుడికి ధైర్యాన్ని కల్పించి, అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. వారికి ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు, భవిష్యత్తులో ఆ బాలుడి యొక్క చదువుకి సహకారం అందిస్తానని ఆయన అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆమ్ ఆద్మీ పార్టీలోకి యువత చేరిక

- అవినీతి నిర్మూలనకు యువకులు రాజకీయాల్లోకి రావాలి
- ఆమ్ ఆద్మీ జిల్లా అధ్యక్షుడు సమీర్ అహ్మద్

**సూర్య ఇందూరు**



నిజామాబాద్ రూరల్ మండలం, గుప్పన్‌పల్లి గ్రామంలో ఆదివారం ఆమ్ ఆద్మీ పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు సమీర్ అహ్మద్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు యువకులు స్వచ్ఛందంగా పార్టీలో చేరారు. సమాజ సేవకు రాజకీయాలు ఒక మార్గం:ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సమీర్ అహ్మద్ మాట్లాడుతూ... సమాజంలో పేరుకుపోయిన అవినీతి మరియు అక్రమాలను రూపుమాపడానికి యువత రాజకీయాల్లోకి చురుకుగా రావాలని పిలుపునిచ్చారు. "రాజకీయం అంటే అధికారం కాదు,అది ప్రజలకు నిస్వార్థంగా సేవ చేసే ఒక మార్గం," అని ఆయన స్పష్టం చేశారు. కేవలం ఆమ్ ఆద్మీ పార్టీ మాత్రమే దేశంలో పారదర్శకమైన, నిజాయితీ తో కూడిన పాలనను అందించగలదని ఆయన పునరుద్ఘాటించారు. నూతన నియామకం:ఈ కార్యక్రమంలో భాగంగా, నిజామాబాద్ రూరల్ మండలం మైనారిటీ విభాగం ఇన్‌చార్జిగా ముక్తార్ బైగ్ ను నియమిస్తున్నట్లు సమీర్ అహ్మద్ అధికారికంగా ప్రకటించారు. పార్టీ బలోపేతానికి మరియు మైనారిటీల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో కృషి చేస్తానని ముక్తార్ బైగ్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ అధ్యక్షులు హజార్ ఉద్దీన్,షేక్ ఆసిఫ్, సయ్యద్ కరీం, మనోజ్, మీర్జా జుబేర్ పాల్గొన్నారు.

## నేటి నుంచి దివంగత ఏం వి సుబ్బారావు మెమోరియల్ అర్బన్ అంతర్ పాఠశాల క్రీడోత్సవాలు

**సూర్య ఇందురు**



దివంగత మాజీ జాతీయస్థాయి క్రీడాకారుడు వ్యాయామ ఉపాధ్యాయుడు ఏం వి సుబ్బారావు స్మారక నిజామాబాద్ అర్బన్ అంతర్ పాఠశాల క్రీడోత్సవాలు సోమవారం స్థానిక డీఎస్ ఏ మైదానంలో నిజామాబాద్ ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో ప్రారంభిస్తున్నట్లు అధ్యక్షులు అజ్మాత్ ఖాన్ తెలిపారు. ఈ పోటీలు డిసెంబర్ 01 నుంచి 4 వరకు స్థానిక కలెక్టరేట్ గ్రౌండ్లో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ పోటీలో నగరం లోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు కబడ్డీ,వాలీబాల్, బాస్కెట్బాల్, హ్యాండ్ బాల్, అథ్లెటిక్స్, విభాగాలలో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ ఎమ్మెల్సీ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి పవన్ కుమార్ , డీఈఓ అశోక్ కుమార్ తదితరులు పాల్గొంటున్నారని తెలిపారు.

## పూలే సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ లో పాల్గొన్న రాజరాజే నరేందర్ గౌడ్

**సూర్య ఇందూర్**



తెలంగాణ రాష్ట్ర బి.సి. సంక్షేమ శాఖ మరియు రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ తో పాటు, తెలంగాణ రాష్ట్ర రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ (RTA) మెంబర్ రాజ నరేందర్ గౌడ్ గారు 'పూలే' సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ నరేందర్ గౌడ్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తప్పకుండా చూడదగిన గొప్ప చారిత్రక చిత్రం 'పూలే' అని పేర్కొన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే మరియు సావిత్రీబాయి పూలే దంపతులు సమాజానికి చేసిన సేవలను ఆయన కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు విద్య ఎంత ముఖ్యమో ఆనాడే గుర్తించి, సామాజిక కట్టుబాట్లను ధైర్యంగా ఎదిరించి, బాలికల కోసం దేశంలోనే మొదటి పాఠశాలను స్థాపించిన ఘనత ఆ మహనీయులకే దక్కుతుందని తెలిపారు. కేవలం విద్యనే కాకుండా, కుల వ్యవస్థకు, అసమానతలకు వ్యతిరేకంగా పోరాడిన ఈ ఆదర్శ దంపతుల జీవిత కథ, స్వేచ్ఛ, సమానత్వం కోసం ప్రతి ఒక్కరిలో స్ఫూర్తి నింపుతుందని రాజ నరేందర్ గౌడ్ అన్నారు.

## కాంగ్రెస్ లో ఉత్కంఠకు తెర, అభ్యర్థిగా రేఖ సుదర్శన్

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్ర గ్రామ పంచాయతీ సర్పంచ్ స్థానానికి అధికార కాంగ్రెస్ పార్టీలో భారీగా ఆశావహులు నామినేషన్ దాఖలు చేయడంతో గత వారం రోజులుగా ఎవరికి వారు తీవ్ర ప్రయత్నాలు చేశారు. నలుగురు కాంగ్రెస్ అభ్యర్థులు నామినేషన్లు కూడా దాఖలు చేశారు. ఎట్టకేలకు ఆదివారం ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ బిక్కనూర్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా మాజీ ఎంపీపీ బాల్యాల రేఖ సుదర్శన్ ను ఎంపిక చేశారు. పార్టీ నాయకులు కలిసికట్టుగా ఆమెను గెలిపించాలని కోరారు. దీంతో కాంగ్రెస్ లో ఉత్కంఠకు తెరపడింది. టికెట్ ఆశించి బంగపడిన అభ్యర్థులను బుజ్జగించే పనిలో పార్టీ సీనియర్ నాయకులు ఉన్నారు. బల్యాల రేఖ గతంలో ఎంపీపీగా పనిచేసిన అనుభవంతో పాటు, బిసి మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందడంతో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే ఉద్దేశంతో రేఖ సుదర్శన్ కు కాంగ్రెస్ పార్టీ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనపై నమ్మకంతో సర్పంచ్ అభ్యర్థిగా అవకాశం కల్పించిన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా వెంకట్ ఖ్వాజా దర్గా ఉత్సవాలు

**సూర్య, నాగిరెడ్డి పేట్**



నాగిరెడ్డిపేట్ మండలంలోని ఆత్మకూరు గ్రామంలో వెంకట్ ఖ్వాజా దర్గా ఉత్సవాలు ఆదివారం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శనివారం రాత్రి నుంచి ప్రారంభమైన ఈ ఉత్సవాలు ఆదివారం సాయంత్రం వరకు రెండు రోజుల పాటు అత్యంత వైభవంగా జరిగాయి. మెదక్ జిల్లా వట్పల్లి మండల కేంద్రంలోని వెంకట్ ఖ్వాజా దర్గా పీఠాధిపతి ముకుందరావు చిష్తీ ఆధ్వర్యంలో ఈ దర్గా ఉత్సవాలను నిర్వహించారు. దర్గా వార్షికోత్సవం లో భాగంగా ప్రతి సంవత్సరం దర్గా వద్ద ఉత్సవాలు నిర్వహిస్తారు. దీనిలో భాగంగానే దర్గా ఉత్సవాలను నిర్వహించారు. ఆత్మకూర్ గ్రామం నుంచి గంధం, చాదర్‌లను ఊరేగింపుగా దర్గా వద్దకు తీసుకువచ్చి దర్గా పై సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కుల మతాలకు అతీతంగా వెంకట ఖ్వాజా భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి దర్గా వద్ద ప్రార్థనలు చేశారు. అనంతరం ఖవ్వాలీ కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ జడ్పీటీసీ మనోహర్ రెడ్డి , వెంకట ఖ్వాజా భక్తులు మహ్మద్ తస్లీం చిష్తీ, గులాం మహ్మద్ ఖాజా చిష్తీ, పెంటయ్య చిష్తీ, చిష్తీ, వెంకట్ రాంరెడ్డి , వసంత్ రెడ్డి, భూంరెడ్డి, సుభాన్ రెడ్డి, సాయులు, యుగంధర్ రెడ్డి, సహజ సాధనంద ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారెడ్డిలో ఉరేసుకొని మహిళా ఆత్మహత్య

**సూర్య, నాగిరెడ్డి పేట్,**

నాగిరెడ్డి పేట్ మండలంలోని ధర్మారెడ్డి గ్రామానికి చెందిన చౌహాన్ అలియాస్ కమ్మరి లక్ష్మి ( 26 ) శనివారం రాత్రి తన ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్టు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం... మృతురాలు లక్ష్మి భర్త వినోద్ కుమార్ మూడు సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అతని భీమా, ఆస్తి డబ్బుల విషయంలో భర్త వినోద్ కుమార్ తరపు బంధువులతో గత కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయని అన్నారు. ఈ విషయమై పెద్దల సమక్షంలో రాజీ పడ్డారని తెలిపారు. ఈనెల 24న లక్ష్మిని ఆమె తల్లిదండ్రులు ధర్మారెడ్డి లోని అత్తమామల ఇంట్లో ఉంచారన్నారు. కాగా ఆస్తి , భీమా డబ్బుల విషయంలో జరిగిన గొడవల కారణంగానే తన కూతురు లక్ష్మి మృతి చెందిందని, లక్ష్మి మృతి పై అత్త మామలతో పాటు ఇతర కుటుంబ సభ్యులపై అనుమానం వ్యక్తం చేస్తూ మృతురాలి తల్లి చౌహాన్ శాంతాబాయి ఫిర్యాదు చేసినట్టు ఎస్సై తెలిపారు. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఆయన తెలిపారు. మృతురాలికి ఒక కూతురు, ఇద్దరు మగ పిల్లలు ఉన్నట్టు ఆయన తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్రానికి చెందిన సామాజిక సేవకుడు, ఎన్నారై పెద్దబచ్చుగారి జ్ఞానప్రకాష్ రెడ్డి తన అనుచరులతో కలిసి ఆదివారం ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులకు వివిధ పార్టీల నాయకులు పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నట్లు, రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ కనుమరుగవ్వడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి శంకర్,బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు డప్పు రవి, సొసైటీ డైరెక్టర్ డప్పు జ్యోతి, ఎమ్మార్పీఎస్ నాయకుడు సుధాకర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సొసైటీ డైరెక్టర్ ఉప్పరి సాయిలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అందే దయాకర్ రెడ్డి,ఆలయ చైర్మన్ తాటిపాముల లింబాద్రి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుదర్శన్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేఖ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాలమూరు ఇన్చార్జిగా కామారెడ్డి బిడ్డ

**సూర్య కామారెడ్డి టౌన్**

ఏబీవీపీ మాజీ రాష్ట్ర అధ్యక్షులు బిజెపి సీనియర్ నాయకుడు కార్యకర్తల ఆత్మ బంధువు రంజిత్ మోహన్ పాలమూ రు జిల్లా బిజెపి ఇన్చార్జిగా నియామక మైన శుభ సందర్భంగా బిజెపి కార్యక ర్తలు , ప్రముఖులు, ఆత్మీయులు అభిమానులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా వెంకట్ ఖ్వాజా దర్గా ఉత్సవాలు

**సూర్య, నాగిరెడ్డి పేట్**

నాగిరెడ్డిపేట్ మండల లోని ఆత్మకూరు గ్రామంలో వెంకట్ ఖ్వాజా దర్గా ఉత్సవా లు ఆదివారం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహిం చారు. శనివారం రాత్రి నుంచి ప్రారంభమైన ఈ ఉత్సవాలు ఆదివారం సాయంత్రం వరకు రెండు రోజుల పాటు అత్యంత వైభవంగా జరిగాయి. మెదక్ జిల్లా వట్పల్లి మండల కేంద్రంలోని వెంకట్ ఖ్వాజా దర్గా పీఠాధిపతి ముకుందరావు చిష్తీ ఆధ్వర్యంలో ఈ దర్గా ఉత్సవాలను నిర్వహించారు. దర్గా వార్షి కోత్సవం లో భాగంగా ప్రతి సంవత్సరం దర్గా వద్ద ఉత్సవాలు నిర్వహిస్తారు. దీనిలో భాగంగానే దర్గా ఉత్సవాలను నిర్వహించారు. ఆత్మకూర్ గ్రామం నుంచి గంధం, చాదర్ లను ఊరేగింపుగా దర్గా వద్దకు తీసుకువచ్చి దర్గా పై సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కుల మతాలకు అతీతంగా వెంకట ఖ్వాజా భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి దర్గా వద్ద ప్రార్థనలు చేశారు. అనంతరం ఖవ్వాలీ కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ జడ్పీటీసీ మనోహర్ రెడ్డి , వెంకట ఖ్వాజా భక్తులు మహ్మద్ తస్లీం చిష్తీ, గులాం మహ్మద్ ఖాజా చిష్తీ, పెంటయ్య చిష్తీ, చిష్తీ, వెంకట్ రాంరెడ్డి , వసంత్ రెడ్డి, భూంరెడ్డి, సుభాన్ రెడ్డి, సాయులు, యుగంధర్ రెడ్డి, సహజ సాధనంద ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి దివంగత ఏం వి సుబ్బారావు మెమోరియల్ అర్బన్ అంతర్ పాఠశాల క్రీడోత్సవాలు

**సూర్య ఇందురు**

దివంగత మాజీ జాతీయస్థాయి క్రీడాకారుడు వ్యా యామ ఉపాధ్యాయుడు ఏం వి సుబ్బారావు స్మారక నిజామాబాద్ అర్బన్ అంతర్ పాఠశాల క్రీడోత్స వాలు సోమవారం స్థానిక డీఎస్ ఏ మైదానంలో నిజామాబాద్ ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో ప్రారంభిస్తున్నట్లు అధ్యక్షులు అజ్మాత్ ఖాన్ తెలిపారు.

## ఎల్లమ్మ కుంట గ్రామ బిఆర్ఎస్ నాయకులు బిజెపి నేతలు భారీగా కాంగ్రెస్ చేరిక

**సూర్య ఇందూర్**




నిజామాబాద్ రూరల్ మండలం ఎల్లమ్మ కుంట గ్రామంలో రాజకీయ వేడి పెరిగింది. బిఆర్ఎస్, బిజెపి కీలక నాయకులు సహా 50 మంది ఒక్కసారిగా కాంగ్రెస్ పార్టీలో చేరి గ్రామ రాజకీయాల్లో మార్పు తెచ్చారు. నిజామాబాద్ రూరల్ క్యాంప్ కార్యాలయంలో ఆదివారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి కండువా కప్పి వారిని ఘనంగా పార్టీలోకి ఆహ్వానించారు.రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతు "కాంగ్రెస్ పేదల పార్టీ. అందిస్తున్న సంక్షేమ పథకాలతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, నాయకులు మా వైపు ఆకర్షితులవుతున్నారు" అని అన్నారు. ఎస్టిలకు అన్ని సౌకర్యాలు, రిజర్వేషన్లు కల్పించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత రేషన్ కార్డు, ఉచిత సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, మహిళలకు వడ్డీ లేని రుణాలు, రైతు బీమా, రుణమాఫీ, రైతు భరోసా వంటి పథకాలే కాంగ్రెస్ బలోపేతానికి కారణమని పేర్కొన్నారు.గత ప్రభుత్వాలు కమిషన్ల రాజకీయాలు చేసి ప్రజలకు న్యాయం చేయలేదని విమర్శించిన ఎమ్మెల్యే, రాబోయే ఎల్లమ్మ కుంట సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి సమక్షంలో,మాజీ ఎంపీపీ యాదగిరి నేతృత్వంలో మాజీ ఉప సర్పంచ్ రమేష్ నాయక్ , నందియా , బలిగం లక్ష్మణ్, లింగం, శ్రీను,మోహన్ , రెడ్డి వసంతరావు తదితరులు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మోహన్, డాన్ శీను, రవీందర్ దేవిదాస్ సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## పూలే సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ లో పాల్గొన్న రాజరాజే నరేందర్ గౌడ్

**సూర్య ఇందూర్**

తెలంగాణ రాష్ట్ర బి.సి. సంక్షేమ శాఖ మరియు రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ తో పాటు, తెలంగాణ రాష్ట్ర రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ (RTA) మెంబర్ రాజ నరేందర్ గౌడ్ గారు 'పూలే' సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాజ నరేందర్ గౌడ్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తప్పకుండా చూడదగిన గొప్ప చారిత్రక చిత్రం 'పూలే' అని పేర్కొన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే మరియు సావిత్రీబాయి పూలే దంపతులు సమాజానికి చేసిన సేవలను ఆయన కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు విద్య ఎంత ముఖ్యమో ఆనాడే గుర్తించి, సామాజిక కట్టుబాట్లను ధైర్యంగా ఎదిరించి, బాలికల కోసం దేశంలోనే మొదటి పాఠశాలను స్థాపించిన ఘనత ఆ మహనీయు లకే దక్కుతుందని తెలిపారు. కేవలం విద్యనే కాకుండా, కుల వ్యవస్థకు, అసమానతలకు వ్యతిరేకంగా పోరాడిన ఈ ఆదర్శ దంపతుల జీవిత కథ, స్వేచ్ఛ, సమానత్వం కోసం ప్రతి ఒక్కరిలో స్ఫూర్తి నింపుతుందని రాజ నరేందర్ గౌడ్ అన్నారు.

## కాంగ్రెస్ లో ఉత్కంఠకు తెర, అభ్యర్థిగా రేఖ సుదర్శన్

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్ర గ్రామ పంచాయతీ సర్పంచ్ స్థానానికి అధికార కాంగ్రెస్ పార్టీలో భారీగా ఆశావహులు నామినేషన్ దాఖలు చేయడంతో గత వారం రోజులుగా ఎవరికి వారు తీవ్ర ప్రయత్నాలు చేశారు. నలుగురు కాంగ్రెస్ అభ్యర్థులు నామినేషన్లు కూడా దాఖలు చేశారు. ఎట్టకేలకు ఆదివారం ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ బిక్కనూర్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా మాజీ ఎంపీపీ బాల్యాల రేఖ సుదర్శన్ ను ఎంపిక చేశారు. పార్టీ నాయకులు కలిసికట్టుగా ఆమెను గెలిపించాలని కోరారు. దీంతో కాంగ్రెస్ లో ఉత్కంఠకు తెరపడింది. టికెట్ ఆశించి బంగపడిన అభ్యర్థులను బుజ్జగించే పనిలో పార్టీ సీనియర్ నాయకులు ఉన్నారు. బల్యాల రేఖ గతంలో ఎంపీపీగా పనిచేసిన అనుభవంతో పాటు, బిసి మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందడంతో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే ఉద్దేశంతో రేఖ సుదర్శన్ కు కాంగ్రెస్ పార్టీ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనపై నమ్మకంతో సర్పంచ్ అభ్యర్థిగా అవకాశం కల్పించిన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలికి కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్ర స్విమ్మింగ్ టోర్నీ కి జిల్లా బాల, బాలికలు ఎంపిక

**సూర్య ఇందూర్**

ఈనెల 8 9 తేదీలలో అదిలాబాదులో జరిగే రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ టోర్న మెంట్ కు జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎస్ ఆర్ కే స్విమ్మింగ్ పూల్ లో క్రీడాకారులను ఎంపిక చేయడం జరిగిందని జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బాలుర విభాగంలో గ్రూప్ మొదటి ఏ. ఆకాష్, గ్రూప్ రెండవ విభాగంలో రోహిత్, సూర్యవంశీ పవన్ గ్రూప్ మూడో విభవ గ్రూప్ మూడో విభాగంలోవిభాగంలో సలహా,శ్రీ రాఘవ, నాలుగవ గ్రూప్ విభాగంలో అర్మాన్, శివాయి పటేల్, ఐదవ గ్రూప్ విభాగంలో వర్షిత్ ఎంపికయ్యారు. బాలికల గ్రూప్ మొదటి విభాగంలో వినమ్ర, గ్రూప్ రెండో విభాగంలో మేఘన, గ్రూప్ మూడవ విభాగంలో సమీక్ష, హర్షిత గ్రూప్ నాలుగవ విభాగంలో వరునిక ఎంపికయ్యారని జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు గడీల శ్రీరాములు, మహిపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపికలు డాక్టర్ కైసర్, ఏ లక్ష్మీనారాయణ,రాగిణి అన్నపూర్ణ ఎంపిక చేశారు అని తెలిపారు.

## చేసే అభివృద్ధిని వివరించి ఓట్లు అభ్యర్థించాలి

**సూర్య- బిక్కనూర్**

గ్రామాలలో చేసే అభివృద్ధిని ప్రజలకు వివరించి ఓట్లను అభ్యర్థించాలని, ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి చెప్పారు. ఆదివారం మండలంలోని జంగంపల్లి బిజెపి మద్దతుతో గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులుగా నామినేష న్లు దాఖలు చేసిన అభ్యర్థులు ఎమ్మెల్యేను కలిశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి రాజేశ్వరి తిరుమలేష్, పార్టీ సీనియర్ నాయకుడు మీసాల ప్రవీణ్ గౌడ్, బిజెపి పార్టీ వార్డు సభ్యుల అభ్యర్థులు ఉన్నారు

## మండల కేంద్రంలో ఘనంగా అయ్యప్ప స్వాముల ఊరేగింపు

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్ర శివారులో ఉన్న హరహర పుత్ర అయ్యప్ప ఆలయం నుండి ఆదివారం అయ్యప్ప మాలాదారులు అయ్యప్ప విగ్రహాన్ని ప్రత్యేక వాహనం లో ఉంచి పట్టణంలో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప నామస్మరణతో పట్టణపుర విధులు మారుమోగాయి. ఈ సందర్భంగా అయ్యప్ప మాలాదారులు బిక్షాటన చేశారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు వెంకట సుబ్బారావు, శ్రీనివాస్ రెడ్డి, జంగం బాల ప్రకాష్, బోన్ల శేఖర్ పెద్ద సంఖ్యలో అయ్యప్ప మాలదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## భక్తులతో కిక్కిరిసిన శ్రీ మనిదీపేశ్వరీ ఆలయం

**సూర్య ఇందూర్**

నిజామాబాద్ నగర శివారులో మాధవ నగర్ కాలనీలో ని బివెల్ఎన్ గార్డెన్ దగ్గర లో గల శ్రీ మనిదీపేశ్వరీ ఆలయంలో భక్తుల తో కిక్కిరిసిపోయింది . భక్తులు భక్తిశ్రద్ధలతో దేవికి పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆదివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక మార్గంలో పయనించాలి

**- మాజీ జడ్పిటిసిల ఫోరం రాష్ట్ర కార్యదర్శి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి**

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి లో అయ్యప్ప దేవస్థాన ంలో ఆదివారం అయ్యప్పస్వామి దీక్షపరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ల ఫోరం రాష్ట్ర కార్యదర్శి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక, ధార్మిక మార్గంలో పయనం సాగించా లి.ఆధ్యాత్మికత మానసిక శాంతిని కలిగిస్తుంది" అని పేర్కొన్నారు. అయ్యప్ప స్వామి దీక్షలో 41 రోజులు నియమ నిష్ఠలతో ఉండటం మంచి పరిణా మమని ఆయన అన్నారు.మనోహర్ రెడ్డి ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. అనంతరం ఆలయ పూజారి శ్రీనివాస్ స్వామి వారికి తీర్థప్రసాదా లను అందజేశా రు.పూజా కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, గురుస్వా ములు ఈశ్వర్ గౌడ్, చంద్రం, శ్రీనివాస్, కిరణ్ రెడ్డి, కృష్ణారెడ్డి, భీమయ్య, నవీన్, మురళీ, ఆలయ పూజారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మహా అద్భుతంగా అయ్యప్ప పడిపూజ

**- కనివిని ఎరుగని చరిత్రలో అయ్యప్ప మాలధార స్వాములు**

**- భారీ సంఖ్యలో భక్తుల హాజరు**

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి పట్టణంలో కని విని ఎరగని రీతిలో అయ్యప్ప స్వాము లు అయ్యప్ప భక్తులు కలిసి లింగా పూర్ శివారులో గల విబ్రూస్ వెంచర్ల (శ్రీవారి )వెంచర్లో ఆది వారం రోజున కన్నుల పండుగ గా అద్భుతంగా పదివేల మంది భక్తుల మధ్యలో సుమారు 3000 మంది అయ్యప్ప స్వాములు అయ్యప్ప స్వామిని కొనియాడుతూ అయ్యప్ప "మహా పడిపూజ" అంగరంగ వైభవంగా నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో అయ్య ప్ప భక్తులతో పాటు ముఖ్య అతిథులు శబరిమల స్వాములు హైదరాబాద్ స్వామివాసులు కామారెడ్డి క్రెడా అయ్య ప్ప భక్తులు ,పెద్ద మొత్తంలో పాల్గొని విజయవంతం చేశారు.